



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 01 జూన్ 2025

పేజీలు - 11


## బూడిద రవాణా పై
# నియంత్రణ ఏది...?

పరిమితికి మించి బూడిద రవాణా చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

ప్రభుత్వ స్థలాల్లో బూడిద డంపింగ్ చేస్తున్న స్పందించనీ అధికారులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రాంతంలోనే తలమానికంగా నిలిచిన డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో నుంచి వస్తున్న ఫ్లేయాష్ బూడిద రవాణాకు భలే డిమాండ్ ఉంది. దీంతో ఆయా రవాణాదారులు పరిమితికి మించి ఫ్లైయాష్ బూడిదను అధిక లోడుతో రవాణా చేస్తున్న సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికా ర యంత్రాంగం మామూలు మత్తులో పడి అధిక లోడు నివారణ పై చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్టీపీపీ నుంచి ఫ్లయాస్ తడి, పొడి రూపంలో విడుదలవుతుంది. నాణ్యమైన ఫ్లేయా ష్ బుడదను సిమెంట్ పరిశ్రమలకు రవాణా చేస్తూ ఉంటారు. అందు కు సంబంధించి ఆయా ట్రాన్స్పోర్ట్ యజమానులు ..మిగతా 2పేజీలో

## అత్యుత్తమ గ్రామంగా ...
# తీర్చిదిద్దుతాం

ఎస్ ఉప్పలపాడు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

ఎస్.ఉప్పలపాడు ఆదర్శ గ్రామాన్ని అత్యుత్త గ్రామంగా తీర్చి దిద్దుతామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం జమ్మలమడుగు మండలంలోని ఎస్ ఉప్పలపాడు ఆదర్శ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఎస్ ఉప్పలపాడు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో సహకారం అందించిన గ్రామస్తులను ఈ సందర్భంగా అభినందించారు. రాబోవు కాలంలో మీ గ్రామాన్ని ఆంధ్ర ప్రదేశ్లోనే కాకుండా భారతదేశంలో అత్యుత్తమ ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ గ్రామాన్ని మనోహర్ రెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గ్రామస్తుల ముఖంలో అభివృద్ధిని సాధించాం అన్న ఆనందం కనిపిస్తోం దన్నారు. గ్రామంలో మౌలిక సదుపా యాలన్నీ బాగున్నాయన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి డిగ్రీ వర కు చదువుకోవాలని కోరారు. కుల మత భేదా స్త్రీ పురుష బేదాలు లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించినప్పుడే ఆదర్శ ప్రాయంగా నిలుస్తారన్నారు. గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధి స్తామని తీర్మానం చేయాలన్నారు. గ్రామంలో సంతకం రానివారు ఎవరు ఉండకూడదన్నారు. ముఖ్యమంత్రి ..మిగతా 2పేజీలో

# ఉక్కు ఆశలు!



- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనతో ఉక్కు ప్యాక్టరీపై మళ్లీ ఆశలు
- జూన్ 12లోపు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొడతానని ప్రకటన
- రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందా?
- కేంద్రం ముందుకొస్తుందా?.. సహకరిస్తుందా?
- త్వరలో స్పష్టత వచ్చే అవకాశం

> “సీమ ప్రజల మనోగతం గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల మే 29న కడపలో జరిగిన మహానాడు బహిరంగ సభ సందర్భంగా కడప ఉక్కుపై కీలక ప్రకటన చేశారు. మరో 10 రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తానని చెప్పారు.”

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. పరిశ్రమపై ఆశలు ఆవిరవుతున్న తరుణంలో సీఎం చంద్రబాబునాయుడు చేసిన ప్రకటన కొత్త ఊపిరులు ఊదింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 12 నాటికి ఏడాది కావస్తోంది. అంతకు రెండు రోజులు ముందుగానే అంటే జూన్ 10 నాటికే జిల్లాలో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని మహానాడు వేదికగా సీఎం ప్రకటించారు. మొదటి దశలో రూ.4వేల కోట్లతో పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తామని చెప్పారు. దీంతో సీమ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. అయితే పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతుందా?.. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు కేంద్రం నిర్మిస్తుందా?.. లేక గత ప్రభుత్వంలో శంఖుస్థాపన పనులు చేసిన జెఎస్‌డబ్ల్యు సంస్థ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తుందా.. స్పష్టత లేదు. కానీ గత బడ్జెట్‌లో కడప ఉక్కు పరిశ్రమకు రూ.10 కోట్లు కేటాయించి ఆశలను సజీవంగా ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీమ వాసుల చిరకాల కోరిక నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్యాక్టరీకి త్వరలోనే శంఖుస్థాపన చేస్తామని చెప్పడంతో కడప ఉక్కు ఫ్యాక్టరీ పై సీమ ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారు.



2లో..

2018 డిసెంబర్ 27న శంఖుస్థాపన చేస్తున్న సీఎం బాబు (ఫైల్‌ఫోటో)

## నేటి నుండి చౌక దుకాణాల ద్వారా
# రేషన్ పంపిణీ



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీని రేషన్ షాపుల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు జేసీ అదితిసింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమం డీలర్ల ద్వారా ఆదివారాలు మరియు సెలవు దినాలతో సహా.. 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోర్టబిలిటీ సౌకర్యం అందుబాటులో ఉన్నందున, కార్డుదారులు తమకు సమీపంలోని ఏ రేషన్ షాప్ నుండైనా సరుకులు పొందవచ్చని, ఈ సౌకర్యాన్ని రైస్ కార్డుదారులందరూ సద్వినియోగం చేసు కోవచ్చన్నారు. 65 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు లేదా అంగ ..మిగతా 4పేజీలో

## రోగ్యవంతమైన శరీరం మరియు ప్రశాంతమైన మనస్సు కోసం యోగా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన శరీరం మరియు ప్రశాంతమైన మనస్సు కోసం యోగా అని యోగా గురువులు బి. తిరుపాలయ్య, బి. తేజశ్రీ తెలిపారు. శనివారం మండలంలోని గోపవరం పంచాయతీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్ సెల్ ప్రారంభించిన యోగంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆరోగ్యం, ఆరోగ్య సంబంధిత జీవనశైలి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల మధ్య సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు యోగా సెషన్లను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన యోగా సెషన్‌లో ఆరోగ్యవంతమైన శరీరం, ప్రశాంతమైన మనస్సు కోసం యోగా అభ్యాసించబడింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వివేకానంద యోగా ఇన్స్టిట్యూట్, హొలిస్టిక్ హెల్త్ సొసైటీ, ప్రొద్దుటూరుకు చెందిన బి. తిరుపాలయ్య, బి. తేజశ్రీ నిర్వహించారు. వారు సూర్యనమస్కారాలు, పలు రకాల ఆసనాలు, మరియు ప్రాణాయామం నేర్పించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా మరియు శ్వాసాభ్యాసాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్-ఎస్ అధికారి ఇందిర, కళాశాల అధ్యాపకులు వాణి, శ్రీవాణి, పాల్గొన్నారు.

# ఉక్కు ఆశలు!

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

ఏపీ విభజన చట్టం అమలుకు కట్టుబడి ఉన్నామని కేంద్రం చెబుతోంది. 2025-26 బడ్జెట్ లో ఆమేరకు సానుకూల సంకేతాలు ఇచ్చింది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేలకోట్ల రుణ సదుపాయం కల్పించడం, పోలవరం నిర్మాణానికి పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తామని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారు. అయితే ఈ చట్టంలో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని దాటవేశారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు పరిశ్రమపై దాగుడుమూతలు ఆడుతూ వస్తున్నాయి. పర్యావరణ అనుమతుల పేరుతో జాప్యం చేస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఏకంగా ప్యాక్టరీ నిర్మాణానికి ఫీజిబులిటీ లేదని తేల్చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేవలం ఉక్కు ఫ్యాక్టరీ ని ఎన్నికల అస్త్రంగా మార్చుకుని పబ్బం గడుపుకుంటూ వస్తున్నాయి. కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బీజం పడింది. 10 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించేలా 2007 జూన్ 10న జమ్మలమడుగు వద్ద 10,670 ఎకరాల్లో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అయితే అనుకోని విధంగా వైఎస్ మరణించడం, అక్రమ మైనింగ్ వ్యవహారంలో గాలిజనార్దన్ రెడ్డి అరెస్ట్ కావడంతో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. 2018 డిసెంబర్ 27న అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వమే ఫ్యాక్టరీ నిర్మిస్తుందని చెబుతూ మైలవరం మండలం కంబాలదిన్నెలో ఫ్యాక్టరీకి శంఖుస్థాపన చేశారు. కానీ అడుగు ముందుకు పడలేదు. 2019 డిసెంబర్ 23న సీఎం హెూదాలో వైయస్. జగన్ ఈ ఫ్యాక్టరీకి మరోసారి శంకుస్థాపన చేశారు. ఏపీ హైగ్రిడ్ స్టీల్ ప్లాంట్ పేరుతో తెరపైకి తెచ్చిన జగన్ రూ.15 వేలకోట్ల పెట్టుబడితో 25 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తామని చెప్పారు. కానీ అది కుదరలేదు. ఆ తరువాత 2021 ఫిబ్రవరి 22న సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో లిబర్టి కంపెనీకి ఆమోదముద్ర వేశారు. కానీ ఆ సంస్థ ఉలుకు పలుకు లేకుండా తప్పుకుంది. ఆ తరువాత ఎస్ఆర్ స్టీల్స్ తో ఒప్పందం కుదిరింది. అది కూడా విఫలమైంది. తరువాత జెఎస్ డబ్ల్యు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ముందుకు వచ్చింది. ఫలితంగా మరోసారి జగన్ సీఎం హెూదాలో ఫ్యాక్టరీ నిర్మాణానికి జెఎస్ డబ్ల్యు ఛైర్మెన్ జిందాల్ తో కలిసి 2023 ఫిబ్రవరి 15న జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె - పెద్ద దండ్లూరు గ్రామాల మధ్య మరోసారి శంఖుస్థాపన చేశారు. రూ.8800 కోట్లతో చేపట్టే ఈ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో భాగంగా రూ.3300 కోట్లతో తొలివిడత పనులు ప్రారంభి స్తామని ఈ సందర్భంగా జెఎస్‌డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ ప్రకటించారు. ఆ సంస్థకు చెందిన జపాన్ ప్రతినిధి బృందం పరిశ్రమ నిర్మాణ ప్రాంతాన్ని సం దర్శించింది. 2024 ఏడాది జనవరి నుంచే ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తా మని, నిర్దిష్ట గడువు లోపు మొదటి దశ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని సజ్జన్ జిందాల్ ప్రకటించారు. కానీ.. నేటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదు.

**సీఎం చంద్రబాబు ప్రకటనతో ఆశలు..**

ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీంతో మరోసారి కడప ఉక్కు ఫ్యాక్టరీ పై సీమ ప్రజల్లో ఆశలు చిగురించాయి. ముఖ్యమంత్రి నారా చద్రబాబు నాయుడు ప్రస్తుతం కేంద్రం లోని ఎన్డీయే లో కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రంపై బాబు ఒత్తిడి చేస్తే కడపకు ఉక్కు పరిశ్రమ సాధించ వచ్చనే అభిప్రాయం కొద్ది నెలలుగా సర్వత్రా వ్యక్తమవుతోంది. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సీమ ప్రజలు సిద్ధమయ్యారు. అయితే సీమ ప్రజల మనోగతం గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల మే 29న కడపలో జరిగిన మహానాడు బహిరంగ సభ సందర్భంగా కడప ఉక్కుపై కీలక ప్రకటన చేశారు. మరో 10 రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తానని చెప్పారు. రూ.4వేల కోట్లతో మొదటి దశ పనులు త్వరితగతిన పూర్తి చేసి మూడు వేల మందికి ఉపాధి కల్పిస్తానని తెలిపారు. దీంతో ఈ ప్రాంత నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వమే ఫ్యాక్టరీ నిర్మిస్తుందా?.., ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో పరిశీలిస్తోందా?.. లేక ఏపీ విభజన చట్టంలో చెప్పినట్లు కేంద్రం ముందుకు వస్తుందా?.. గత ప్రభుత్వ హాయంలో శంఖుస్థాపనతో ఆగిపోయిన జెఎస్‌డబ్ల్యు గ్రూప్ ముందు కు వస్తుందా? అనేదానిపై స్పష్టత లేదు. కానీ గత బడ్జెట్‌లో కడప ఉక్కు పరిశ్రమకు రూ.10 కోట్లు కేటాయించి ఆశలను సజీవంగా ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీమ వాసుల చిరకాల కోరిక నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్యాక్టరీకి త్వరలోనే శంఖుస్థాపన చేస్తామని చెప్పడంతో కడప ఉక్కు ఫ్యాక్టరీ పై సీమ ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే వేలాది మందికి ఉపాధి లభిస్తుందనే గట్టి నమ్మకంతో ఉన్నారు.

## అత్యుత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)



నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రతి నిరుపేద అభివృద్ధి చెందాలని లక్ష్యంతో పి.4 విధానాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. మనం సమాజంద్వారా అభివృద్ధి చెందుతున్నామని ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి ఎంతోకొంత సేవలు అందించాలని అన్నారు. మీ గ్రామంలో ఉన్న నిరు పేదలను కనీస స్థాయికి తీసుకురావాలన్నారు. బాగా అభివృద్ధి చెందిన రైతులు ఇతర రైతులకు మెలకువలు నేర్పించి సహకారం అందించి వారి అభివృద్ధికి కూడా కృషి చేయాలన్నారు. అలాగే గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు అలాగే ఆర్డీవో ఆధ్వర్యంలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామస్తులు ప్రతిపాదించిన రోడ్లు కమ్యూనిటీ హాలు, పాఠశాల కాంపౌండ్ వాల్ పనులను పూర్తి చేసినందుకు కృషి చేస్తామన్నారు.అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా ఎస్ ఉప్పలపాడు ఆదర్శ గ్రామం జ్ఞానపార్వతి విద్యానికేతన్ పాఠశాలను సందర్శించి పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలినడకన గ్రామంలో తిరుగుతూ గ్రామ ప్రజలతో మమేకమై పింఛన్లు సమయానికి అందుతున్నాయా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి వసతులపై ఆరా తీశారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కరివేపాకు పంటను పరిశీలించి ఎకరాకు ఎంత ఆదాయం వస్తుంది ఎలాంటి ఎరువులు వాడుతున్నారు.మొక్కలకు ఏమైనా తెగులు వస్తున్నాయా తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, డిఆర్డిఏ ఇన్చార్జి పిడి రాజ్యలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారిని రాజ్యలక్ష్మి, జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జి అధికారి సురేష్, సర్పంచ్ అక్కల దేవి,గ్రామ పెద్దలు మనోహర్

## తెల్ల బంగారం(బూడిద) రవాణా పై నియంత్రణ ఏది...?

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీపిపి యాజమా న్యంతో ఒప్పందం ఏర్పాటు చేసుకుంటారు. అయితే ట్యాంకర్లకు, టిప్ప ర్లకు ట్రాక్టర్లకు నాణ్యమైన ఫ్లైయాష్ బుడిదను నింపడానికి ప్రత్యేకంగా ఆర్టీపీపీలో విభాగమును ఏర్పాటు చేశారు. అయితే ఈ విభాగమునకు సంబంధించిన అధికారులు చూసి చూడనట్లుగా అవకతవకలు వల్ల బూడిద పక్కదారి పడుతుందని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై ఆర్టిపిపి, ఏపిజేన్కో యాజమాన్యంలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. గతంలో ఫ్లైయాస్ రవాణా విషయంలో అవకతవకలు జరిగిన విషయం తెలిసిందే. అంతేగాక ఫ్లైయాష్ రవాణా విషయంలో అర్టీపీపీ ఫ్లైయాష్ గేటు వద్ద ధర్నా చేసిన దాఖలు కూడా ఉన్నాయి. చిన్న పరిశ్రమ ఇటుక పరిశ్రమలకు ఫ్లైయాస్ బూడిద రవాణా చేయడానికి విషయంలో చేయి తడపనిదే రెన్యువల్ కావని పలువురు వాపోతున్నారు.

**అధిక లోడు ఫ్లయాస్ బూడిద ప్రభుత్వ స్థలాల్లో డంపింగ్.**

ఇలా అధిక లోడుతో తీసుకొని వస్తున్నా ఫ్లయాష్ బూడిదను కొందరు ప్రభుత్వ స్థలాలను ఎంచుకొని అక్కడే డంపింగ్ చేస్తూ ఉన్నారు. ఉదాహరణకు కలమల్ల ప్రాంతంలో సచివాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో కొందరు ఏకంగా ఫ్లైయాష్ బూడిదను డంపింగ్ చేసి ఆ స్థలాన్ని ఆక్రమం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అక్కడి స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనిపై సంబంధిత రెవెన్యూ అధికారులు కూడా చర్యలు తీసుకోవడంలో మీన వేషాలు లెక్కిస్తున్నారని తెలుస్తోంది.

**యాష్ పాండు నుంచి అధికలోడు తరలింపు..**

ఆర్టీపీపీ నుంచి పైపులు ద్వారా ఫ్లైయాష్ ను యాష్ పాండు లోకి విడుదల చేస్తూ ఉంటారు. ఈ యాష్ పాండ్ నుంచి ఉచితంగా బూడిదను టిప్పర్లతో, లారీలతో తరలిస్తూ ఉంటారు. అయితే అక్కడ బూడిదను లోడింగ్ చేయడానికి కొందరు పెద్ద పెద్ద జెసిబిలు పెట్టుకుని డబ్బులు వసూలు చేసుకుంటూ



ఉంటారు. బూడిద రవాణాపై ఇటీవల రెండు నియోజకవర్గాలకు నాయకులకు ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ యాష్ పాండు నుంచి అధిక లోడుతో బూడిద రవాణా జరుగుతూ ఉంటుంది.

**స్థానికులు ధర్నాలు, నిరసన చేసిన ఫలితం శూన్యం..**

యాష్ పాండు నుంచి అధిక లోడుతో ఫ్లైయాష్ బూడిదను తరలించడం వల్ల రోడ్లపై బూడిద పడి నానా ఇబ్బందులు పడుతున్నామని కలమల్ల గ్రామానికి చెందిన కృష్ణానగర్ వాసులు, చిలంకూరు గ్రామ వాసులు ఇటీవల చాలాసార్లు నిరసనలు ధర్నాలు చేపట్టారు. అంతే కాకుండా వినతిపత్రం కూడా అందించారు. ఇంత వరకు అధికారులు ఫ్లై యాష్ బూడిద అధికలోడు నియంత్రణపై చర్యలు తీసుకోవడం శూన్యంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. అక్రమ రవాణా దారులు మాత్రం తమ పని తామే అంటూ బూడిదను తరలిస్తూ ఉన్నారు. బూడిద తెల్ల బంగారం గా మారి భలే డిమాండ్ కు చేరుకుంది..

## విద్యార్థులకు యోగా పై శిక్షణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న గ్రంథాలయ సమ్మర్ క్యాంప్ లో శనివారం వసంతపేట మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, రాయలసీమ జూనియర్ కాలేజి లైబ్రేరియన్ యన్. గంగాధర రెడ్డి పాల్గొని విద్యార్థులకు యోగా పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వలన విద్యార్థులకు జ్ఞాపకశక్తి, చురుకుదనం కలుగుతుందన్నారు. అనంతరం జిరాఫీ చెస్ ఆడించారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారద విద్యార్థులు పాల్గొన్నారు.



# జూన్ 8న కవి సమ్మేళనం

### గౌరవ అతిథిగా చదువుల బాబుకు ఆహ్వానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, రాష్ట్ర సమన్వయకర్త కేసిరాజు రాంప్రసాద్, కడప జిల్లా సంచాలకులు రామమోహన్ ఆధ్వర్యంలో జూన్ 8వ తేదీన 500 మంది కవులతో శ్రీ అచలానంద ఆశ్రమం తోట్లపల్లి బ్రహ్మంగారి మఠం వేదిక వద్ద నిర్వహిస్తున్న కవి సమ్మేళనం ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొనవలసినదిగా కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కార గ్రహీత, కవి డి.కె.చదువులబాబుకు నిర్వాహకులు ఆహ్వానం పంపారు. ఈ సందర్భంగా చదువులబాబు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి కవులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.

# ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద నివాసంలో మంత్రి మండిపల్లి రాముడు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ప్రొద్దుటూరు లో ఓ ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ తరుణంలో ఆయన ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర కేసీ కెనాల్ వైస్ చైర్మన్ లక్ష్మీపేట గురివి రెడ్డి, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ బద్వేల్ శ్రీనివాసులు రెడ్డి, రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, బచ్చల ప్రతాప్, తెలుగుదేశం పార్టీ టీఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దిన్, పొద్దుటూరు టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కౌన్సిలర్ వైఎస్ మహమ్మద్ గౌస్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్కటవేముల కృష్ణారెడ్డి, మార్తాల గురువిరెడ్డి, పోసా భాస్కర్, మీగడ చంద్ర, సోమ బాలయ్య, ఖలంధర్, చీమల రాజశేఖర్ రెడ్డి, పొలిమేర నవీన్ కుమార్, చెన్నయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే నివాసంలో**

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు కామనూరులో ఆయన ఇంటికి శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి మంత్రిని పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మంత్రితో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ప్రవేశాల గడువు పొడిగింపు

### ట్రిబుల్ ఐటీ అడ్మిషన్ల కన్వీనర్ అమరేంద్ర కుమార్ సంద్ర

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో పీయూసి ప్రవేశాల గడువు ను పొడిగించినట్లు ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల కన్వీనర్ అమరేంద్ర కుమార్ సంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ విన్నపం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆర్జీయూకేటీ పీయూసీ ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరించే తేదీని 10.06.2025 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించబడిందని తెలిపారు.ఈ పొడిగింపును అనుసరించి, ఇంకా దరఖాస్తు చేయని విద్యార్థులు 02.06.2025 ఉదయం 10:00 గంటల నుండి ఆర్జీయూకేటీ. ఇన్ వెబ్సైట్ ద్వారా కానీ ఏపి ఆన్లైన్ కేంద్రం ద్వారా కానీ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు . అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసి, పునః లెక్కింపు లేదా పునః మూల్యాంకనంలో తమ మార్కులు పెరిగిన విద్యార్థులు కూడా మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని, వారి సవరించిన మార్కులు నేరుగా ఎస్ ఎస్ సి బోర్డు నుండి పొందబడతాయని సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత రితీష్ రెడ్డి ల చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు శనివారం పంపిణీ చేయడం జరిగింది. పోరుమామిళ్లకు చెందిన సుంకేసుల సుభద్రకు 45 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ, రితీష్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్ని వర్గాల ప్రజల కొరకు ఇస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య రీత్యా ఈ ఫండ్ చాలావరకు సద్వినియోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలం తెలుగుదేశం నాయకులు కలవకూరి రమణ ఎంపీటీసీ, కలవకూరి రమేష్, చెరుకూరి కేశవ,కలవకూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జూన్ 1న ఆదివారం స్థానిక వైయస్సార్ స్టేడియం లో నిర్వహించనున్న యోగా కార్యక్రమ ఏర్పాట్లను శనివారం సాయంత్రం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. స్టేడియంలోపల స్టేజి, యోగా చేసే ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 30 సెక్టార్లుగా విభజించుకుని వంద మందికి ఒక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే స్టేడియంలోని నాలుగోవైపులా త్రాగునీటి వసతులు కల్పించాలన్నారు. అలాగే మెడికల్ టీమ్, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబాలను,పిల్లలను యోగ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ మనోజ్ కుమార్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఈవో శంషుద్దీన్, మెప్మా పిడి కిరణ్ కుమార్, డిఆర్డిఏ ఇంచార్జి పిడి రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ హెడ్ ట్యాంకు కూల్చివేత




**కమలాపురం, మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధిలో స్థానిక పాలిటెక్నిక్ కాలేజ్ రోడ్డు నందు శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారిన ఓవర్ హెడ్ ట్యాంకును కూల్చివేసామని నగర పంచాయతీ కమిషనర్ జగన్నాదం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని పాత స్టేట్ బ్యాంకు వద్ద పాలిటెక్నికల్ కాలేజీ పోయే దారిలో ఉన్న పాత వాటర్ ట్యాంక్ ని నగర పంచాయతీ వారి ఆధ్వర్యంలో ఎటువంటి ఆస్తి నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని శనివారం ఉదయం కూల్చి వేయడం జరిగినదనారు అతి పురాతనమైన శిథిలావస్థకు చేరుకొని కూలిపోవుటకు సిద్ధంగా ఉందని స్థానిక ప్రజలు నగర పంచాయతీ వారికి ఫిర్యాదు చేసి ఉన్నారు మరియు సుమారు 40 సంవత్సరాల క్రింద ఈ ఓవర్ హెడ్ ట్యాంక్‌ని నిర్మించడం జరిగిందనారు కావున దానిని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ తిరువెంగళప్ప, ఇంజనీరింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో కూల్చివేయడం జరిగినదని కమిషనర్ తెలిపారు.

# ఎడిఫై విద్యాసంస్థలను ప్రారంభించిన మంత్రి మండిపల్లి, ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కామనూరు గ్రామ పంచాయతీ పరిధిలో జీవన జ్యోతి విద్యాసంస్థల అధినేత గురుదేవ్ రామిరెడ్డి, కరస్పాండెంట్ అమరనాథరెడ్డి ఏర్పాటు చేసిన ఏడిఫై విద్యాసంస్థలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సువిశాల ప్రాంగణంలో, చక్కని వసతులతో ఏర్పాటు చేసిన ఈ ఏడిఫై స్కూల్ ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల విద్యార్థులకు వరం లాంటిందన్నారు. తల్లిదండ్రులు చిన్నతనం నుండే వారి పిల్లలను సుదూర ప్రాంతాలకు పంపకుండా ఈ స్కూల్ ను వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు కలిగిన ఈ పాఠశాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఏడిఫై విద్యాసంస్థల అధినేత అగర్వాల్ మాట్లాడుతూ తమ మిగితా అన్ని బ్రాంచ్ ల లాగానే అన్ని సౌకర్యాలతో ఈ స్కూల్ వుందని తెలిపారు. ఏడిఫై ప్రొద్దుటూరు ఛైర్మన్ అమరనాథరెడ్డి మాట్లాడుతూ అనుభవం, నిష్ణాతులైన ఉపాధ్యాయులు తమ పాఠశాలలో అందుబాటులో వున్నారని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, ఏడిఫై సిబ్బంది, జీవనజ్యోతి విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

### వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఆర్వో ప్లాంటు యజమానికి సూచించారు. శనివారం వేంపల్లి పట్టణంలోని గండి రోడ్డు నందు ఏర్పాటు చేసిన ప్రణవ్ డ్రింకింగ్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి , జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. సమీపంలోని స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రాచినేని వేణు గోపాల్, హజ్ కమిటీ రాష్ట్ర మాజీ డైరెక్టర్ మునీర్, వేంపల్లి ఉప మండలాధ్యక్షులు బాబా షరీఫ్, కొత్తూరు రెడ్డయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కటిక చంద్ర, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోలా ప్రసాద్‌కు డాక్టర్ రేట్




**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణానికి చెందిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్‌కు శనివారం భూషణ్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఫారెన్ స్టడీస్ కొరియా, ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ డాక్టరేట్ ప్రధానం చేశారు. అలాగే ఎక్సలెన్సీ వారు డాక్టరేట్ అవార్డ్ , ప్రెస్టేజ్ టైటిల్స్ లండన్ వారు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తానని, ఇలాంటి డాక్టరేట్ మరెన్నో అందుకు ఉంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి 'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఆవిష్కరించారు. శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారని తెలియజేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో జమ్మలమడుగు టౌన్ లో నాయకులతో కలిసి అధికారులకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజల తరుపున పోరాటం చేస్తూ నిరసనలతో కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపిస్తామన్నారు. మన గొంతును ప్రజల గొంతుగా వినిపించేందుకు గాను జూన్ 4 వ తేదీన జరిగే "వెన్నుపోటు దినం" ర్యాలిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, మైలవరం, పెద్దమడియం మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

### ఒకరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనం ఆర్టిసి బస్సును ఢీకొనడంతో ఇరువురికి గాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన హరి తన సొంత పని నిమిత్తం పులివెందులకు వస్తుండగా, జయమ్మ కాలనీ చెందిన హుస్సేన్ పీరా అనే వృద్ధుడు పట్టణంలోకి వస్తా అని హరిని లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనం ఎక్కాడు అయితే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి రాగానే బస్టాండ్ లోపలికి వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో హరికి తలకు తీవ్ర గాయాలు కాగా, హుస్సేన్ పీరా కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. హరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కడప ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. హుస్సేన్ పీరా తలకు చేతులకు గాయాలు కావడంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఈ విషయమై ఇంకా తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

## నాసిరకం విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి**



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండలం నందు విత్తన వ్యాపార దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. సహాయ సంచాలకులు ఏ వి నరసింహ రెడ్డి, మండల వ్యసాయ అధికారి ఎం. సరస్వతి మాట్లాడుతూ విత్తన దుకాణాలలో విత్తన నిల్వ మరియు ధరల పట్టికను తప్పనిసరిగా రైతులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఇందులో భాగంగా విత్తన స్టాక్ రిజిస్టర్‌ను, ఇన్ వాయిస్ బిల్లులను డెలివరీ చలాన, బిల్లు బుక్కులను తనిఖీ చేసినారు. ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతున్న కారణంగా, రైతులకు కావలసిన మేలు రకపు విత్తనాలను అందుబాటులో ఉంచాలని, రైతులకు తప్పనిసరిగా విత్తనపు అమ్మకపు బిల్లులను ఇవ్వాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ సర్టిఫికెట్ నందు పొందుపరచని విత్తనాలను అమ్మరాదని, అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకొనబడతాయని విత్తన దుకాణదారులకు తెలియజేసినారు. వ్యాపారులు మరియు రైతులు తప్పనిసరిగా మొలక శాతాన్ని పరిశీలించిన తర్వాతనే విత్తనాలను భూమిలో విత్తుకోవాలని తెలియజేశారు. రైతులు వారికి దగ్గరలో ఉన్న రైతు సేవ రైతు సేవ కేంద్రాలలో కానీ లేదా అగ్రి ల్యాబ్ నందు గాని ఉచితంగా మొలక శాతాన్ని పరీక్షించుకోవచ్చని తెలియజేశారు.

## విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**వ్యవసాయ శాఖ ఏడిఏ కృష్ణమూర్తి**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు టౌన్ లోని విత్తన దుకాణాలల్లో శనివారం వ్యవసాయ శాఖ ఏడిఏ కృష్ణ మూర్తి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విత్తనాలు,ఎరువుల డీలర్ల దుకాణాలు తనిఖీ చేయడం జరిగిందని అన్నారు.నకిలీ విత్తనాలు ,ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగదు బిల్లును రైతులకు ఇవ్వాలని సూచించారు.కాలం చెల్లిన మందులను,విత్తనాలను దుకాణాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఉంచరాదు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,బిల్లు పుస్తకాలను అప్డేట్ చేసి ఉంచాలని తెలిపారు.ధరల పట్టిక,స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని సూచించారు.అనుమతి లేని వాటిని రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.లైసెన్స్ లు లేకుండా గ్రామాల్లో ఎవరైనా విత్తనాలు గాని, ఎరువులు గాని, పురుగు మందులు, గాని విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.రైతు సోదరులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లో అనుమతి ఉన్న వాటిని మాత్రమే కొనుగోలు చేసి నగదు బిల్లు పొంది భద్రపరచుకోవాల అన్నారు.గ్రామాల్లో అనామక వ్యక్తులు ద్వారా కొనుగోలు చేసి మోసపోరాదని తెలిపారు.అటువంటి వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తుంటే వెంటనే మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకుని రావాలన్నారు. అటువంటి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## వై.వి.యూ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆచార్య శ్రీనివాస్ నియామకం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్‌గా బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ ను నియమిస్తూ విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల పత్రాలను ఆచార్య శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ శ్రీనివాస్‌కు అందజేశారు. ప్రిన్సిపల్ పోస్టుతో పాటూ కడపలోని వై.వి.యు. హాస్టళ్ల (బాలురు, బాలికలు) చీఫ్ వార్డెన్‌గా బాధ్యతలు అప్పగిం చినట్లు తెలిపారు. ఇదివరకు ప్రిన్సిపల్, వసతి గృహాల చీఫ్ వార్డెన్‌గా పనిచేసిన ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.

## నేటి నుండి చౌక దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

వైకల్యం ఉన్నవారు లేదా అనారోగ్యముతో మంచం మీద ఉన్న కార్డుదారుల ఇంటి వద్దకే.. డీలరు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 గం. నుండి 4 గం. లోపల రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని జేసీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యువతి అదృష్టం పై కేసు నమోదు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలో కలమల్ల పిఎస్ పరిధిలోని కృష్ణా నగర్ కాలనీకి చెందిన సుస్మిత ( 17) అదృశ్యమైనట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కలమల్ల పోలీసులు తెలియజేశారు. కృష్ణానగర్ కాలనీలో నివాసం ఉంటున్న కులాయప్ప కుమార్తె సుస్మిత కలదు. ఈ యువతి పొద్దుటూరులోని ప ఎస్ ఆర్ ఐ టి కళాశాల నందు ఫస్ట్ ఇయర్ డిప్లమో చదువుతుంది . శనివారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయినది. కనిపించక పోవడంతో ఆ యువతి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

## పులివెందుల సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను శనివారం సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి, లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు,జైలు లోపల ఖైదీల హక్కులు,ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు,ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు,అనంతరం జైలు పరిసరాలను,రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెంట్,ప్యానల్ న్యాయవాదులు, మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షతో పాటు సనాతన ధర్మం కోసం నడుం బిగించాలి

**హిందువులకు పిలుపునిచ్చిన మఠాధిపతులు విరజానంద స్వామి**





బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం లో జరిగిన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు, అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజు దేశ్వాండే గురుస్వామి. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా శ్రీ విరజానంద స్వాముల వారు మాట్లాడుతూ ప్రతి హిందూ బంధువులు, అయ్యప్ప స్వామి దీక్షా పరులు అయ్యప్ప స్వామి దీక్షతో పాటు సనాతన ధర్మం మరియు హిందూ ధర్మాన్ని కాపాడుటకు నడుం బిగించి, ఇలాంటి సమావేశాలు జరుపుకుంటూ ప్రచారం చేయాలని ఆయన కోరారు. అలాగే అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజు దేశ్వాండే గురుశ్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ప్రచార సమితి ద్వారా జరిగే ఏ కార్యక్రమాలు అయినా మొదటగా మన ఇంటినుండే మొదలు కావాలని, ప్రతి హిందువు కూడా గోసంరక్షణ ముందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఏర్పాటు చేసి నేటికి 40 సంవత్సరాల అయిందని ఆయన గుర్తు చేశారు. అయ్యప్ప ప్రచార సమితి ఏర్పాటు చేసినప్పుడు కేవలం ముగ్గురు స్వాములతో మొదలై ఈ రోజు కొన్ని వేలమంది కమిటీలుగా ఏర్పాటు కావడం చాల ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశానికి స్థానిక బ్రహ్మంగారి మఠం అయ్యప్ప సేవా సమితి సభ్యులు రమణయ్య గురుస్వామి, రామిరెడ్డి గురుస్వామి, శ్రీరాములు, రామసుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, సారె రామానాయుడు, చంద్రమోహన్ రెడ్డి, సి. వెంకటరెడ్డి, రవికుమార్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, కిషోర్ కుమార్ గౌడ్,రమణ, రవిశంకర్ రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, చుట్టు పక్కల గ్రామాల అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# కమర్షియల్‌గా నాపరాయి పాలిష్ మిషన్ల బదలాయింపు?

## ఇటీవల సమావేశమైన నాపరాయి పాలిష్ మిషన్ల యజమానులు

## బదలాయింపు కోసం ప్రభుత్వానికి విన్నవించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న యజమానులు



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల పట్టణం పరిధిలో ఉన్న నాపరాయి పాలిష్ మిషన్లను ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియా నుంచి కమర్షియల్ గా బదలాయింపు చేసుకోవడానికి నాపరాయి పాలిష్ మిషన్ల యజమానులు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల సుందరయ్య నగర్ కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు పాలిష్ మిషన్ల యజమానులందరూ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిలో కొందరు మాట్లాడుతూ ఎర్రగుంట్ల పట్టణంలో ఏపీఐఐసీ కింద నాపరాయి పాలిష్ మిషన్లను నిర్మించుకున్నారు. వాటి ద్వారా ఇప్పటి వరకు వేలాది మంది కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతూ వస్తున్నారు. కాలక్రమేన ఈ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతం చుట్టూ నివాసయోగ్యాలు నివాస గృహాలు ఏర్పాటు అయినవి. దీంతో పాలిష్ మిషన్ల మనుగడకు సంబంధించి సమస్యలు వచ్చినవి. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో కూడా ఇండస్ట్రియల్ ఏరియాకి సంబంధించి పన్నులు అధికంగా వస్తున్నాయి. దీనికి తోడు ప్రస్తుతం నాపరాయి పరిశ్రమ వ్యాపారం కూడా డిమాండ్ బాగా తగ్గిపోయింది. ఒకప్పుడు ఏపీఐఐసీ కింద ఇక్కడ ఇచ్చిన స్థలము పట్టణమునకు దూరముగా ఉండేది. ప్రస్తుతం కాలక్రమమైన ఈ ఇండస్ట్రియల్ ఏరియా చుట్టూ నివాస గృహాలు కూడా అధికంగా ఏర్పడ్డాయి. దీంతో నివాసయోగ్యాలకు అసౌకర్యంగా కూడా ఉంది. దీనివల్ల ఈ ఇండస్ట్రియల్ ఏరియాను కమర్షియల్ ఏరియా గా మార్చుకోవాలని ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి నాపరాయి పాలిష్ మిషన్ యజమానులు అందరూ ఇండస్ట్రియల్ కమర్షియల్‌గా మార్చడానికి ప్రతిపాదనలను రూపొందించుకొని ప్రభుత్వానికి విన్నవించు కోవాలని అనుకుం టున్నారు. ఈ ఏపీఐఐసి కింద ప్రస్తుతం 68 నాపరాయి పాలిష్ మిషన్లు ఉండగా ఉన్నాయి మొత్తం స్థలము 45 ఎకరాలు ఉన్నట్లు యజమానులు చెబుతున్నారు. ఈ మొత్తం స్థలాన్ని కమర్షియల్ గా మార్చాలని వారు ప్రభుత్వాన్ని కోరాలని సమావేశంలో తీర్మానించు కున్నారు. అందుకు సంబంధించి ప్రతిపాదనలు కూడా వారు సిద్ధం చేసుకుంటున్నారు.

# దువ్వూరులో భారీ వర్షం..!

## 64.2 మీ.మీ వర్షపాతం నమోదు

## పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన





దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలంలో శుక్రవారం భారీవర్షం కురిసింది. మండల పరిధిలోని దువ్వూరు, గుడిపాడు. బిమునిపాడు, చిన్నసింగనపల్లె, గొల్లపల్లె, చల్లబసాయపల్లె, మదిరేపల్లె, నీలాపురం, దాసరిపల్లె, రాంసాయినగర్, మూడిండ్లపల్లె, చింతకుంట, మిర్జాకాన్ పల్లె, కానగూడూరు, జిల్లెల్ల, ఏకోపల్లె, ఎంకుపల్లె, పెద్ద జొన్నవరం, ఎర్రబల్లె, మురళి నగర్, గోపులాపురం, బుక్కాయపల్లె, ఇడమడక తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.మండలంలో 64.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని మండల గణాంక శాఖ అధికారిణి ప్రమీల తెలిపారు. రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడంతో వానలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడిస్తుంటే అందుకు తగ్గట్టుగా ఈ వర్షం ప్రజల్లో ఆనందం వ్యక్తపరుస్తోంది. రానున్న రోజుల్లో బాగా వర్షాలు పడుతాయని రైతులు ఆశలు పెట్టుకున్నారు. అయితే ప్రస్తతం వేరుశనగ పంట నూర్పిళ్లు కొనసాగుతున్నాయి. గత మూడు రోజుల నుంచి మబ్బులతో ఉండి శుక్రవారం ఆకస్మికంగా వర్షం రావడంతో పలు గ్రామాల్లో ఆరబెట్టిన వేరుశనగ కాయలు, తడసి ముద్దయ్యాయి. వేరుశనగ కట్టెతోపాటు, కాయలు చేలల్లోనే తడసిపోయాయి. నువ్వు పంట కూడా దెబ్బతిని పోయాయి.నువ్వుల పంట కోయ్యడానికి కూడా పని రాకుండా పోయింది అని రైతన్నలు పేర్కొంటున్నారు. ఏదేమైనా ప్రస్తుతం కురిసిన వర్షానికి రైతుల్లో ఒకవైపు ఆనందంగా ఉన్న మరోవైపు చాలామంది రైతులు ఆకస్మికంగా వచ్చే వానలతో నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎద్దుల జనార్దన్ రెడ్డి



వేముల మేజర్ న్యూస్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా వేముల మండలం చింతల జుటూరు గ్రామంకి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల జనార్దన్ రెడ్డి నీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక అయినటువంటి ఎద్దుల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, అలాగే కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,సునీల్ పోసింరెడ్డికి రుణపడి ఉంటాను అని, నా పదవికి సహక రించిన పులివెందుల, వేముల వైఎస్ఆర్సీపీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.నాపై నమ్మకం తో ఇంతటి పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు రుణపడి ఉంటాను అని,పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కష్టపడి పని చేస్తాను అని,2029లో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తాననీ,2029లో రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ జెండాను ఎగురవేసి మా నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ మరోసారి ముఖ్యమంత్రి నీ చేసుకుంటాం అని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎద్దుల జనార్దన్ రెడ్డి తెలిపారు.

# రేషన్‌లో 'కోతలు'

## చూపుడుకే పరిమితమైన 'త్రాసు'

## అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో జూన్ 1వ తేదీ నుంచి పంపిణీలో మార్పులు చేసి, నిత్యావసర సరుకులను పేదలకు కచ్చితంగా అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది. గతంలో ఉన్న ఎండియు వాహనాలను రద్దు చేశామని, బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రేషన్ షాపుల ద్వారా సరుకులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే సరుకులు పంపిణీ చేస్తామని సంబంధిత శాఖ మంత్రి చెప్పడం జరిగింది. ప్రతి నెల ఒకటి నుండి 15 వరకు రేషన్ పంపిణీఉంటుందన్నారు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయని తెలిపారు. పోరుమామిళ్ల మండలంలో 34 రేషన్ షాపులు ఉన్నాయి. పట్టణంలో ఆరు రేషన్ దుకాణాలు ఉన్నాయి. దాదాపు 17 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఉన్నట్లు సమాచారం. మండలం మొత్తంపై దాదాపు 2500 క్వింటాళ్ల పైచిలుకు బియ్యము రేషన్ షాపులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తుంది. పోరుమామిళ్ల మండలంలోని రేషన్ షాపుల్లో డీలర్లు 10 కేజీల బియ్యానికి 8 కేజీలే ఇస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎవరికి చెప్పుకోలేక ఏమీ చేయలేక ఇచ్చినకాడికి బియ్యం తెచ్చుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ దుకాణాలలో "త్రాసు"(కాటా) చూపుడుకే పరిమితం అవుతున్నాయని, డీలర్లు బియ్యాన్ని డబ్బాలతో, దోసిల్లతో వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న బియ్యం తూకాలలో అవకతవకలు జరగకుండా చూడాలని, అలాగే రెవెన్యూ అధికారులు రేషన్ షాపులపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వైభవంగా ప్రారంభమైన నరసింహస్వామి జ్యేష్ఠ పూజ





బద్వేల్ మేజర్ న్యూస్.. కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గం గోపవరం మండలం వల్లెరవారి పల్లె గ్రామంలో వేలసిన స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు జ్యేష్ఠ మాసం ఆరంభం తో మొదటి శనివారం సందర్భంగా వేకుమజామున నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి వచ్చిన భక్తులకు స్వామి వారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు, దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ స్వామి వారిని చూస్తూ ఉన్నంత సెపు అలానే చూడానిపిస్తుంది అని ఇక్కడ స్వామి మూల విరాట్ లో అద్భుతమైన శక్తి ఉన్నది అని అది ప్రత్యక్షం గానే మాకు అనుభూతి తెలుస్తుం దని, స్వామి వారిని చూసి మనసులో అనుకున్న కోరికలు వెంటనే నెర వేరుతు మనశ్శాంతిని, ప్రశాంతతను ఇస్తూ చీడ పీడ దోషాలను తొలగిస్తున్నారని తెలియజేశారు, తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కైంకర్యంలో నిర్వహించడం జరిగినది, అన్న దాన కైంకర్యం నిర్వహించిన వారు ఒంటెరు. సాంబయ్య ధర్మపత్ని లక్ష్మీ దేవి ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




చాపాడు మేజర్ న్యూస్ : ప్రపంచ వ్యాప్తంగా మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా చాపాడు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ శ్రీవాణి,నక్కలదిన్నె వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురిలు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి యువత మరియు ప్రజలకు పొగాకు త్రాగడం వలన కలిగే నష్టాలను మరియు పొగాకు త్రాగడం వలన వచ్చే జబ్బుల గురించి వివరించారు. పొగాకులో తారు. నికోటిన్, ఆల్కలాయిడ్. అమ్మోనియా. బెంజిన్. ఫార్మల్ డిహైడ్. సీషం కలిగి ఉంటాయని ఇవన్నీ పొగత్రాగే వారి శరీరంలోకి పొగతో పాటు ప్రవేశించే పదార్థాలని ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలహీన పరచడం వలన ఏ జబ్బు అయినా తేలికగా శరీరంపై దాడి చేయగలుగుతుందని.పొగాకులో తారు అనే పదార్థం ఉండి వేడికి వాయువుగా మారి ఊపిరితిత్తుల్లోకి ప్రవేశిస్తుందని. నికోటిన్ ప్రమాదాన్ని తెచ్చే పదార్థమని పొగాకులో ఈ నికోటిన్ ఉండడం వలన మళ్లీమళ్లీ పొగాకు త్రాగాలనిపిస్తుందని ఇది ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తుందని పొగాకులో ఉన్న తారు అనే పదార్థం క్యాన్సర్ కారకమని దీనివలన ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందని. పొగాకు త్రాగడం వలన గొంతు క్యాన్సర్. అన్నవాహికలో క్యాన్సర్. ఊపిరితిత్తుల్లో నిమ్ము. క్షయ. బర్గర్స్ డిసీజ్. అంటే పొగ త్రాగే వారిలో కాళ్లకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలు సన్నబడి క్రమేనా పూడిపోయే జబ్బు వస్తుందని. ఊపిరితిత్తుల వాపు. మూత్ర కోశంలో క్యాన్సర్. గుండెపోటు. పొగ త్రాగే యువత మరియు పురుషులలో సెక్స్ సామర్థ్యం తగ్గి పిల్లలు పుట్టకపోయే ప్రమాదముందని. జననేంద్రియాలకు రక్తప్రసరణ తగ్గి పోయి నపుంసకత్వం ఏర్పడవచ్చునని. అక్కడి యువతకు మరియు ప్రజలకు పొగాకు త్రాగడం వలన వచ్చే నష్టాలు గురించి వివరించారు. దీనికి వ్యతిరేకంగా. 1. మత్తు పదార్థాలు వద్దు. ఆరోగ్యం ముద్దు. 2. మందు సిగరెట్ వద్దు. ఆరోగ్యం ముద్దు. 3. చుట్ట. బీడీ. సిగరెట్. ప్రాణానికి పెనుముప్పు. 4 పొగ త్రాగవద్దు. క్యాన్సర్ వ్యాధికి గురికా వద్దు. 5. గుట్కా తింటే. గుటుక్కుమంటావు. 6. మీరు కాల్చే ప్రతి సిగరెట్టు జీవితంలో పది నిమిషముల ఆయుష్షును తగ్గిస్తుందని. 7. సిగరెట్టు పొగ. జీవితానికి సెగ. అనే వ్యతిరేక నినాదం తో అక్కడి యువత మరియు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య,సూపర్ వైజర్ బాబురెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది. అక్కడి యువత మరియు ప్రజలు. పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం, బద్వేల్ మండలాల లోని పలు విత్తన, ఎరువుల దుకాణాల్లో ఏడీఏ ఎం.నాగరాజు, శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఏ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం విత్తనాలు, ఎరువుల డీలర్ల దుకాణాలు తనిఖీ చేయ డం జరిగిందని అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగదు బిల్లును రైతులకు ఇవ్వాలని సూచించారు. కాలం చెల్లిన మందులను, విత్తనాలను దుకాణాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఉంచరాదు అన్నారు.ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,బిల్లు పుస్తకాలను అప్డేట్ చేసి ఉంచాలని తెలిపారు.ధరల పట్టిక,స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని సూచించారు. అనుమతి లేని వాటిని రైతులకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్లు లేకుండా గ్రామాల్లో ఎవరైనా విత్తనాలు గాని, ఎరువులు గాని, పురుగు మందులు, గాని విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.రైతు సోదరులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే, అనుమతి ఉన్న వాటిని మాత్రమే కొనుగోలు చేసి నగదు బిల్లు పొంది భద్రపరచుకోవాలి అన్నారు. గ్రామాల్లో అనామక వ్యక్తులు ద్వారా కొనుగోలు చేసి మోస పోరాదని తెలిపారు. అటువంటి వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తుంటే వెంటనే మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకుని రావాలి అన్నారు. అటువంటి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. రైతులు కొన్న విత్తనాలను, ఎరువులను నాణ్యత పరీక్ష నిమిత్తం బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణ లోని సమగ్ర నాణ్యత పరీక్ష కేంద్రం లో ఉచితంగా పరీక్షించుకోవచ్చు. రైతులు తప్పని సరిగా కొన్న విత్తనాలు, ఎరువులకు, పురుగు మందులకు రైతులు రసీదు తప్పని సరిగా ఎరువుల దుకాణదారుల నుంచి తీసుకోవాలన్నారు .

# తప్పుడు మూల్యాంకనంపై విద్యాశాఖ మంత్రి స్పందించాలి

## ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం.ఓబులేసు యాదవ్ డిమాండ్

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ 10వ తరగతి పరీక్ష, రాసిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన విద్యాశాఖ తప్పుడు మూల్యాంకనం పై స్పందించాలి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాల ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. కడప లోని ఆర్ఎస్ఎఫ్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం అధ్యక్షులు కైపు రామాంజనేయులు, ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రెడ్డి సాయి లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా పదవ తరగతి పరీక్షలు రాశారాన్ని అందులో ఫెయిల్ అయిన విద్యార్థులు, తక్కువ మార్కులు వచ్చిన 66,363 వేల మంది విద్యార్థులు పేపర్ల మూల్యాంకనం పై దరఖాస్తు చేసుకున్నారు ఇప్పటికి 11వేల పైగా పేపర్లో విద్యార్థులకు ఉత్తీర్ణత, మార్కులు మార్పు వచ్చాయి కడప జిల్లా యర్రగుంట్లకు చెందిన విద్యార్థిని మోక్షిత సాంఘిక శాస్త్రంలో 21 మార్కులు మొదట వచ్చాయ్ రీవాల్యుయేషన్ తర్వాత 84 మార్కులు వచ్చాయి, బాపట్ల జిల్లాకు చెందిన తేజస్విని మొదట సోషల్ లో 23 మార్కులు వచ్చాయి, తర్వాత రీవాల్యుయేషన్ కి వెళ్తే 96 మార్కులు వచ్చాయ్, ఇంటర్ లో విజయవాడకు చెందిన రాజేశ్వరికి ఇంగ్లీషులో 5 మార్కులు వచ్చాయి రీకౌంటింగ్ పెడితే 95 మార్కులు వచ్చాయి ఇలా వేల మంది




విద్యార్థుల జీవితాలతో 10వ తరగతి, ఇంటర్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో ప్రభుత్వం దారుణం వైఫల్యం చెందింది ప్రభుత్వం తొందరపాటు చర్యలతో వేలాది మంది విద్యార్థుల జీవితాలపై తీవ్ర ప్రభావం పడింది కొంతమంది విద్యార్థులు మానసిక శోభాకు గురయ్యారు కొందరు సూసైడ్ చేసుకున్నారు, మరి కొంతమంది త్రిబుల్ ఐటీ, మోడల్ స్కూల్స్, కస్తూర్బా అలాంటి విద్యాసంస్థల చేరే అవకాశం కోల్పోయారన్నారు

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో మాఘమాసం శనివారం విశేష పూజలు ప్రత్యేక అలంకారాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం ఆంజనేయ స్వామి సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠ గాంచిన పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ఎంతో నమ్మకముతో భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, విశేష పూజలు ప్రత్యేక నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ



ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వెబ్సైట్లో మెగా డీఎస్సీ హాల్ టికెట్లు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నీట్ లాంటి కొన్ని పరీక్షలు ఉన్నందున మధ్యలో ఒక ఐదారు రోజులు పరీక్షలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. శుక్రవారం రాత్రి నుంచి ఆన్లైన్ ద్వారా హాల్ టికెట్లను అందు బాటు లోకి తెచ్చారు. రాష్ట్రానికి చెందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కలిపి 335,401 మంది ఈ పరీక్షకు దర ఖాస్తు చేశారు. దీంతో రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా ల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తు సమ యం లోనే పరీక్ష కేంద్రాలకు సంబంధించి ఐచ్చికాలు స్వీకరించారు. ఎక్కువ మందికి వీటి ప్రకారమే పరీక్ష కేంద్రాలను కేటాయించారు. పరీక్ష రోజూ రెండు విడతలుగా నిర్వహిస్తారు. ఉదయం 9.30 నుంచి 12, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉటటాయి. ప్రిన్సిపల్, పీజీటీ, పీడీ పోస్టులకు పరీక్ష ఉదయం 9 నుంచి 12గంటల వరకు నిర్వహిస్తారు.

**అదనపు సమయం ఇవ్వలేం**

జిల్లాకో ప్రశ్నపత్రం, 90 రోజుల అదనపు సమయం కావాలన్న అభ్యర్థనలకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. గతేడాది నవంబరులోనే డీఎస్సీ సిలబస్సు ఆన్లైన్లో ఉంచామని, దీంతో అభ్యర్థులు పరీక్షలకు సన్నద్ధమ య్యేందుకు ఆరు నెలల కంటే ఎక్కువ సమయం లభించిందని పేర్కొంది. 90 రోజుల సమయం ఇస్తే విద్యా సంవత్సరం మధ్యలో వారు ఉద్యోగాల్లో చేరాల్సి వస్తుందని, ఇది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రభావం వెల్లడించింది.

# మల్లేపల్లె ఎస్సీ కాలనీ శ్మశాన వాటికకు దారి ఏర్పాటు

## ఎమ్మెల్యే పుట్టా ఆదేశాల మేరకు రోడ్డు వేయించిన టిడిపి నాయకులు పోతులూరయ్య

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ఎన్నో సంవత్సరాలుగా, మల్లేపల్లె ఎస్సీ కాలనీ శృశాన వాటికకు దారి లేక ఇబ్బందులు పడుతున్న హరిజన వాడకు చెందిన గ్రామస్తులు మల్లేపల్లె గ్రామానికి చెందిన, రాష్ట్ర కాపు నేత, మానవ హక్కుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు దేశం నాయకులు సెగినేని పోతులూరయ్య దృష్టికి ఈ సమస్యను తీసుకు రాగా అయిన రెండు రోజుల కిందట, స్మశానానికి దారి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయాని మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, బి మఠం మండల అధ్యక్షులు, సుబ్బా రెడ్డి దృష్టికి తీసుకు రావడం జరిగింది. శనివారం, మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, మళ్లీ పరిశీలించి శ్మశాన వాటికకు దారి ఏర్పాటుకు, గతం లో ఉన్న తాత్కాలిక కాలి బాటను, పునః పరిశీలించి, చుట్టూ ఉన్న రైతులతో చర్చించి, ఎటువంటి సమస్యలు లేకుండా, తన స్వంత నిధులతో, కంప చెట్లను తొలగించి, శ్మశాన వాటికకు 10 అడుగుల మట్టి రోడ్డున్ను ఏర్పాటు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా దళితుల శ్మశాన వాటికకు దారి సమస్యను శాశ్వత పరిష్కారానికి కృషి



చేసిన తెలుగు దేశం నాయకులు సెగినేని పోతు లూరయ్యకు, మల్లేపల్లె దళిత వాడకు చెందిన కార్యకర్తలు, గ్రామ స్తులు, మహిళలు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, అమ్మతయ్య, జయచంద్ర, సంతయ్య, జామకాయల పుల్లయ్య, చిన్న ఎల్లయ్య, సుధాకర్, పుల్లయ్య, బుడ్డయ, కోమలి, కన్నప్ప, నారాయణ తదితరులు ఉన్నారు.

# ఇది పేదల సంక్షేమ ప్రభుత్వం

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్



కడప రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో పేదల సంక్షేమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. 19, 21 డివిజన్లో శనివారం ఉదయం ఏడు గంటలకే పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి ఆయన పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒక్కరోజు ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం పెన్షన్ అందివ్వడం జరిగిందన్నారు. పేదలు ఆర్థిక ఇబ్బందులు ఎరిగిన చంద్రబాబు ముందస్తుగా పెన్షన్ అందించడంతో వారి మూములో సంతోషాన్ని చూడగలుగుతున్నామని చెప్పారు. ఒకటవ తేదీకి ముందే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి గొడ్డలి పోటు దినోత్సవం నిర్వహించాలి

## టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్



కడప రూరల్ మేజర్ న్యూస్: వైసీపీ నాయకులు వెన్నుపోటు దినోత్సవం పక్కన పెట్టి, గొడ్డలి పోటు దినోత్సవం నిర్వహించుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. హరి టవర్స్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొడ్డలి పోటు వ్యక్తులు వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పందంగా ఉందన్నారు. సొంత చిన్నాన్న వివేకాను గొడ్డలి పోటుతో చంపించిన వైయస్ జగన్, ఆ పార్టీ నేతలు వెన్నుపోటు దినం నిర్వహించ తలపెట్టడం ఉనికి కోసమే అన్నారు. తల్లిని, చెల్లిని రోడ్డ ఎక్కించిన జగన్ ను నిలదీయలేని వైసీపీ నేతలు నిజమైన వెన్నుపోటు దారులుగా ప్రజలు ఎప్పుడో గ్రహించారని చెప్పారు. ప్రజలు బుద్ధి చెప్పిన, వైసీపీ నాయకులు ఇంకా మారక పోవడం దురదృష్టకరమని, వచ్చే మహానాడుకు జగన్ పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని దుయ్యబెట్టారు. ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, రాష్ట్ర అభివృద్ధిని నిర్వీర్యం చేసి, దౌర్జన్యాలు, హత్యలు, భూ కబ్జాలతో దోచుకున్నారని మండిపడ్డారు. ప్రజలు విసిగి వేసారి ఓటుతో బుద్ధి చెప్పినా, మార్పు రాలేదన్నారు. మహానాడుకు ప్రజలు పోటెత్తితే, జీర్ణించుకోలేని వైసిపి నేతలు లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గొడ్డలి పోటు వల్లే ఎన్నికల్లో ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, రానున్న ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితం చేస్తారని ఆయన జోస్యం చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహానాడు కార్యక్రమం విజయవంతం అయ్యిందని, చిన్న సమస్య తలెత్తకుండా పగడ్బందీగా దిగ్విజయంగా పూర్తి చేసిన పోలీసు సిబ్బందికి, అన్ని శాఖల అధికార యంత్రాంగానికి, రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన టిడిపి కుటుంబ సభ్యులకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాంతి భద్రతలను పర్యవేక్షించిన ఎస్పీ అశోక్ కుమార్ కు, కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో గంధం ప్రసాద్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



కలసపాడు మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది. శనివారం కలసపాడు మండలం లింగా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన హనుమసాని తిరుమలమ్మకు రూ. 23,400వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కలసపాడు మండలం తెలుగుదేశం నాయకులు దాధన భూపాల్ రెడ్డి, పట్టాభి రెడ్డి పాల్గొన్నారు.

# శక్తి యాప్‌తో పోలీసు భద్రత పొందండి



కడప క్రైమ్ – మేజర్ న్యూస్ శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి కడప నగరంలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాల విద్యార్థులకు 'శక్తి' టీమ్ మహిళా ఎస్.ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలు కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను, ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా ఎస్.ఐ శాంతమ్మ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు నిర్వహించే యోగ ఆంధ్ర కార్యక్రమాన్నికి భాగస్వాములవుదాం

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




బద్వేల్ మేజర్ న్యూస్.. నేడు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్నికి భాగస్వాములు అవుతావని మున్సిపల్ కమిటి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 6:00 గంటలకు పోరుమామిళ్ళ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఒక సైడ్ ప్రధానరోడ్డు నందలి ప్రముఖ యోగ శిక్షకులు అమరనాథ్ రెడ్డి నందగోపాల్‌చే యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి అందరూ ప్రజాప్రతి నిధులు, ఉద్యోగులు, మీడియా సిబ్బంది, విద్యాసంస్థల అధిపతులు, వ్యాపారులు, స్వచ్ఛంధసంస్థలు, మేధావులు ,అందరూ సచివాలయ సిబ్బంది , మెప్మాసిబ్బంది, విద్యార్థులు, ప్రజలు అందరూ కూడా హాజరయి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# క్యూ ఆర్ కోడ్‌తో ఇక్కట్లు

## ఆర్‌సిపి ఆర్ ఎం ఎస్ మదగలం ప్రసాద్, తస్లీమ్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ సర్వజన ఆసుపత్రి రిమ్స్ జనరల్ హాస్పిటల్ నందు క్యూఆర్‌కోడ్ తో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్ సి పి, ఆర్ఎంఎస్ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ, జిల్లా కమిటీ సభ్యులు మదగలం ప్రసాద్ రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తస్లీమ్ అన్నారు. శనివారం రిమ్స్ జనరల్ హాస్పిటల్ నందు వారు పర్యటించారు. సందర్భంగా మాట్లాడుతూ క్యూ ఆర్ కోడ్ వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే నిరక్షరాశులకు, ఆండ్రాయిడ్‌సెల్ లేని పేదలకు ,క్యూ ఆర్ కోడ్ కోసం గంటల తరబడి నిరీక్షించి నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి దాపరించిందని, వారంలోని మొదటి రోజుల్లో ఈ సంఖ్య గణనీయంగా అధికంగా ఉంటుందని, క్యూఆర్‌కోడ్ ను నమోదు చేసే సిబ్బందిని మరి కొంతమందిని పెంచాలని వారు సూచించారు. క్యూఆర్ కోడ్ నమోదు కార్యక్రమాన్ని ఆసుపత్రిలో కాకుండా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు మొదలైన తరహాలో ఇంటి ఇంటి నుండే ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, జీఎన్ఎమ్ వర్కర్ల ద్వారా ముందుగానే నమోదు చేయాలని, ఆసుపత్రి కి వచ్చే వేళల్లో కార్డును వెంట తెచ్చుకోవాలని దాని ద్వారా వైద్య సేవలు త్వరగా పూర్తి చేసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు.

# రక్త దాతలు ప్రాణ దాతలు

## ప్రముఖ వైద్యులు డా. మహబూబ్ అలీ



కడప టౌన్ మేజర్ న్యూస్ : రక్తదానం చేసే ప్రతి ఒక్కరు ప్రాణ దాత లతో సమానమని మెడ్ కేర్ హాస్పిటల్ ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఎస్.మహబూబ్ అలీ అన్నారు. శనివారం నగరంలోని మెడ్ కేర్ హాస్పిటల్ ఆవరణలో ఖాన్ కా రిస్తా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఖాన్ కా రిస్తా అధ్యక్షులు తారిఖ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రాణాపాయ సమయంలో రక్తం దొరకక ఎందరో మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాంటి వారిని ఆదుకునేందుకు తమ రక్తాన్ని స్వచ్ఛందంగా ఇస్తున్న రక్త దాతలు నిజమైన హీరోలని కొనియాడారు.అనంతరం ఖాన్ కా రిస్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తారిఖ్ అలి మాట్లాడుతూ సమాజ సేవలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉందన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన రక్త దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజమైన హీరోలు రక్తదాతలని కొనియాడారు ఈ కార్యక్రమంలో బృహదా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సన్నీ, బెంజిమెన్, ల్యాబ్ టెక్నీషియన్ సి.సుబ్బరాయుడు,ఖాన్ కా రిస్తా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,మెడ్ కేర్ హాస్పిటల్ సిబ్బంది,రక్త దాతలు పాల్గొన్నారు.రక్త దాతలకు మెమొంటో, సర్టిఫికెట్ బహూకరించారు

# పులివెందుల అంటే కూటమి ప్రభుత్వానికి ఎందుకంత నిర్లక్ష్యం

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఎక్కడ పెండింగ్ పనులు అక్కడే

## రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమా పనులను నిర్వహించారని అందులో 95% పనులు పూర్తయి ఐదు శాతం పనులు అసంపూర్తిగా ఉన్నాయని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలతో వెచ్చించిన క్రికెట్ స్టేడియం, హాకీస్టేడియం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అరటికాయల శీతల గిడ్డంగిని ఆమె శనివారం వైకాపా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధి ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలు వెచ్చించి పులివెందుల అభివృద్ధి చేశారని అందులో 95 శాతం పనులు పూర్తయ్యాయని ఐదు శాతం పనులు అలాగే నిలబడిపోయాయని ఆమె అన్నారు. ఐదు శాతం పనులను పూర్తిచేసేందుకు కూటమి ప్రభుత్వానికి సంవత్సరం అవుతుందా కూడా ఆ పనులు చేయించాలన్న కనికరం కూడా లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పులివెందులపై చిన్న చూపే అన్నారు. జగనన్న ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టాలన్నారు అందులో నాకు నచ్చిన పథకం నాడు నేడు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని లక్ష్యంతో నాడు నేడు పథకాన్ని ప్రవేశపెట్టి పాఠశాలను ఎంతో అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పైకి వచ్చిన దానిని అన్నారు. శాతం పనులను కూటమి ప్రభుత్వం విస్మరించడం చాలా బాధాకరమన్నారు. పెండింగ్లో ఉన్న ఐదు శాతం పనులను కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి పూర్తి చేయాలని ఆమె అన్నారు. అనంతరం హాకీ స్టేడియంలోని చిన్నారులతో మాట్లాడారు ఎంతో ఆనందకరమైన వాతావరణంలో హాకీ స్టేడియాన్ని అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇక్కడ నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఎప్పుడు ఇందులో మండల పరిధిలోని నలపరెడ్డి పల్లె రోడ్డులో సుమారు 29 కోట్లతో బనానా ఇంటిగ్రేట్ ప్యాగోస్ నిర్మించడం జరిగిందన్నారు. రైతులు తమ పండించిన పంటలను ఇక్కడ నిలువ చేసుకొని ఇతర రాష్ట్రాలకు దేశాలకు చేసుకునే విధంగా అన్ని సదుపాయాలు ఇక్కడ కల్పించడం జరిగిందన్నారు కానీ కోటప్ప ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటిని పట్టించుకోవడం మానేసింది అన్నారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చంద్రమౌళి, పద్మనాభరెడ్డి, రవి, మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి రా మల్లేశ్వర్ రెడ్డి విశ్వనాథ్ మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. శనివారం మంత్రి ప్రొద్దుటూరు పర్యటన సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని పలువురు ఆర్టీవో అధికారులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీవో అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈమధ్య అక్కడక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎవరు కూడా రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పింఛను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పెండ్లిమర్రి మేజర్ న్యూస్... సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా ఒకరోజు ముందుగానే కమలాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి మండలంలోని నంది మండలం గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పెంచిన పిఛన్ల పంపిణీలో అక్క చెల్లెమ్మల, అవ్వ తాతల, వికలాంగుల జీవితాలలో వెలుగులు నిండాయని ధైర్యంగా బతకడానికి భరోసా కలిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎస్.పి.జి.ఆర్ స్థానిక నాయకులు శ్రీనివాసులు రెడ్డి కొత్తూరు కిషోర్ రెడ్డి ఎం.ఎల్.ఏ. వెంట ఉన్నారు. స్థానిక నాయకుడు దమ్ముసుబ్బారెడ్డి కుమారుడు ఈమధ్య రోడ్డు ప్రమాదానికి గురైన సందర్భంగా ఆయనను పరామర్శించారు.

# సామాజిక న్యాయం గురించి టిడిపి గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం : డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

వేంపల్లి, మేజర్ న్యూస్: సామాజిక న్యాయం గురించి టిడిపి పార్టీ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ పుట్టక ముందే,చంద్ర బాబు రాజకీయాలలోకి రాకముందే కాంగ్రెస్ పార్టీ విద్యా, ఉద్యోగాలలో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. యస్సీ, ఎస్టీ విద్యార్థులకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించింది కాంగ్రెస్.వీరికి భూముల పంపిణీ ప్రారంభించింది కాంగ్రెస్. యస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు కాంగ్రెస్ చట్టబద్ధత కల్పించింది. 60 సంవత్సరాల క్రితమే దళితుడైన దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రి గా, ఏఐసీసీ అధ్యక్షునిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది. తెలుగు దేశం పార్టీ,వైకాపా, జనసేన పార్టీలు పుట్టకముందే 1970 లోనే బీసీ లకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. స్థానిక సంస్థల లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ కల్పించింది. బీసీలకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించింది. ముస్లిం మైనారిటీలకు విద్యా, ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ దే. సామాజిక న్యాయం గురించి టిడిపి కానీ,వైకాపా కానీ, ఇతర పార్టీలు గానీ గొప్పలు చెప్పు కుంటే ఆంజనేయుని ముందు పిల్ల కోతులు కుప్పి గంతులు వేసినట్లే అని తులసి రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో అమలు చేసిన సామాజిక న్యాయం అనే అంశాన్ని టిడిపి మహానాడు లో ఆరు శాసనాలలో పెట్టడం విడ్డూరమని తులసి రెడ్డి అన్నారు.

# వైసిపి నాయకుడుమల్లారెడ్డి పరామర్శించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే



బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్.. బద్వేలు మండలం, కోన సముద్రం గ్రామా నికి చెందిన మండల కన్వీనర్ పోకల మల్లే శ్వర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనా రోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా శనివారం ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మల్లారెడ్డి గారి స్వగృహానికి వెల్లి ఆయనను పరామ ర్శించారు. ఆయనఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్య క్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఆర్గనై జేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసిం హులు, మాధవరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బిజీ వేముల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు బిజి వేముల శివారెడ్డి, వంకరాజు కోటయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రొద్దుటూరు అంజుమన్ అహలే ఇస్లాం నూతన కమిటీ ఏర్పాటు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు అంజుమన్ అహలే ఇస్లాం నూతన కమిటీని శనివారం స్థానిక సుందరాచార్యుల వీధిలోని ఆశారే షరీఫ్ దర్గాలో పట్టణంలోని పలు దర్గాల నుంచి ఎన్నికైన కమిటీ సభ్యులు, ఎన్నికల నిర్వహణ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేశారు. ఐదు మంది సెనేట్ సభ్యులు, ఆరుగురు ఎలక్షన్ కమిటీ అడ్వకేట్లు ఇనయతుల్లా, దాదాపీర్, అబ్దుల్ లతీఫ్, షకీల్, నూరుల్లా, లాలూ సాహిబ్, జిలానీ బాషాలు ఎన్నిక నిర్వహించారు. మూడేళ్ల పాటు వుండే ఈ నూతన కమిటీ అధ్యక్షునిగా వి.ఎస్. ముక్తియార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొల్లారం బాష, ఉపాధ్యక్షులుగా జె. మహమూద్, సెక్రటరీగా ఖురేషి ఇలియాస్, జాయింట్ సెక్రటరీగా వి.మాబాష, పూల నజీర్, ట్రెజరర్గా వల్లూరు ఖాదర్వలిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# 'వెన్నుపోటు దినం'పోస్టర్ విడుదల




బద్వేల్ మేజర్ న్యూస్ వెన్నుపోటు దినం కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో బద్వేల్ డాక్టరు సుధ పాల్గొన్నారు వైయస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కారణంగా ప్రజలను మోసం చేసి సూపర్ సిక్స్లు అంటూ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా తుంగలో తొక్కిన కారణంగా వీటిని నిరసిస్తూ జూన్ 4 వ తేదీన వెన్నుపోటు దినంగా జరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ రవీంద్ర నాథ్ రెడ్డి గారి అధ్యక్షణ జరిగిన వెన్నుపోటు దినంకు సంబం ధించిన పోస్టర్ను బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధ విడుదల చేయడం జరిగింది. ఈనెల నాలుగవ తేదీన జరగబోవు కార్య క్రమానికి ప్రజలునాయకులు, కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, పులి సునీల్ , యానదయ్య ,వెంకటేశ్వర్లు వైసిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం గురించి టిడిపి గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం

## బిడాక్టర్ ఎన్. తులసి రెడ్డి



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయం గురించి టిడిపి పార్టీ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ పుట్టక ముందే, చంద్ర బాబు రాజకీయాలలోకి రాక ముందే కాంగ్రెస్ పార్టీ విద్యా, ఉద్యోగాలలో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. యస్సీ, ఎస్టీ విద్యార్థులకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించింది కాంగ్రెస్.వీరికి భూముల పంపిణీ ప్రారంభించింది కాంగ్రెస్. యస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు కాంగ్రెస్ చట్టబద్ధత కల్పించింది. 60 సంవత్సరాల క్రితమే దళితుడైన దామోదరం సంజీవయ్య ను ముఖ్య మంత్రి గా,ఏఐసీసీ అధ్యక్షునిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది. తెలుగు దేశం పార్టీ, వైకాపా, జనసేన పార్టీలు పుట్టకముందే 1970 లోనే బీసీలకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది.స్థానిక సంస్థలలో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ కల్పించింది. బీసీలకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించింది. ముస్లిం మైనారిటీలకు విద్యా, ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ దే. సామాజిక న్యాయం గురించి టిడిపి కానీ,వైకాపా కానీ, ఇతర పార్టీలు గానీ గొప్పలు చెప్పు కుంటే ఆంజనేయుని ముందు పిల్ల కోతులు కుప్పి గంతులు వేసినట్లే అని తులసి రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో అమలు చేసిన సామాజిక న్యాయం అనే అంశాన్ని టిడిపి మహానాడు లో ఆరు శాసనాలలో పెట్టడం విడ్డూరమని తులసి రెడ్డి అన్నారు.

# ఉచిత యోగా శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ కార్యాలయంలో నేటి నుంచి ఉచిత యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. యోగాంధ్ర 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా జూన్ 1 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు ము న్సి పల్ కార్యాలయం ఆవరణలో వెంకటరామి రెడ్డియోగా గురువు చే ఉచితముగా యోగా శిక్షణా తరగతులు ప్రతిరోజు సాయంత్రం 04.00 గంటల నుండి 05.00 గంటల వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలి పారు. కావున ఆసక్తిగల ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవా లని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9866556183, 9866470 312,7799840842, 6302118863,యోగా గురువు 9441011085 మొబైల్ నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

## శిక్షణా తరగతులు వాయిదా వేయాలి - యుటిఎఫ్




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన ఉపాధ్యాయ శిక్షణా తరగతులను వాయిదా వేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. శనివారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ అందం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్నందున సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జరుప తలపెట్టిన శిక్షణా తరగతులను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. రోజుకొక రూపంలో ఉపాధ్యాయ బదిలీలు గందరగోళ పరిస్థితుల మధ్య ఉపాధ్యాయులను అయోమయానికి గురి చేస్తూ ఆందోళన కలిగిస్తున్నాయని ఇలాంటి పరిస్థితులలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శిక్షణా తరగతుల కొరకు ఉపాధ్యాయులను హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేయడం సబబు కాదని తెలిపారు. ఇది పూర్తిగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉందని ప్రభుత్వం వెంటనే బదిలీలు ముగిసేంతవరకు శిక్షణా తరగతులు మరియు ఆడిట్ నిర్వహణ వాయిదా వేయాలని లేని పక్షంలో వాటిని బహిష్కరిస్తామని తెలిపారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి




వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకొని పోవాలంటే జగనన్న మిషన్ సోషల్ మీడియా ద్వారా పబ్లిసిటి చేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మధురెడ్డి కళ్యాణ మండపంలో జగనన్న మిషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ జగనన్న మిషన్ లోగో ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, పూలా శ్రీనివాసులు రెడ్డిలు హజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగనన్న ఎక్కడికి వెళ్లినా ప్రజాదరణ తగ్గలేదని చెప్పారు. అధికారం లేనప్పుడు చంద్రబాబు సమావేశం పెట్టితే జనాలు రాని పరిస్థితి ఉందని అ విషయాన్ని టిడిపి నేతలు గుర్తుచేసుకోవాలని చెప్పారు. టిడిపి పార్టీలో 27 సంవత్సరాలు పాటు పని చేసి నప్పటికి గుర్తింపు లేదని చెప్పారు. జగన్ ఎక్కడికి వెళ్లినా జగన్ కోసం జనాలు ఎగపడుతున్నారని చెప్పారు. జగనన్న ఒక్క సారి ప్రజల్లోకి అడుగు పెట్టితే చంద్రబాబు గాలికి కొట్టుకొని పోతాడని చెప్పారు. కుట్రలతో, అద్దాలతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. సంపద సృష్టించి ప్రజలకు పచ్చుతానని చెప్పిన కూటమి సిఎం చంద్రబాబు సంపద ఎక్కడ కనపడలేదని చెప్పడం శోచనీయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారాలు కూడ సరిగా లేవని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కూడ కల్పించడం లేదని ఆరోపించారు. జగనన్న పాలనలో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేవారని చెప్పారు. జగన్ పై ఎంత బురద చల్లిన జనంలోకి జగన్ పోతే తండోపతండాలుగా జనాలు జగన్ కోసం తరలి వస్తున్నారని చెప్పారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఎబిఎన్, టివి 5 లాంటి మీడియా, పత్రికాలు భజన చేస్తున్నాయాని చెప్పారు. జగనన్న మిషన్ సోషల్ మీడియా ప్రతినిధులు ఎవరూ కూడ కేసులకు బయపడ వద్దని చెప్పారు. వైసీపీ పార్టీ జెండా మోసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక పెన్షన్ కూడ ఇవ్వలేదని చెప్పారు. సూపరక సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో కూడ అర్థం కావడం లేదని చెప్పారు. పులివెందులలో సైతం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అగౌర పరిచే విధంగా జెండాలు కట్టడం ఎంత వరకు సమంజసమని చెప్పారు. రెడ్ బుక్ చూసి బయపడి పోతున్నారని లోకేష్ చెప్పడం చూస్తుంటే అధికారం పోయిన తర్వాత టిడిపి కార్యకర్తలు పరిస్థితి ఏంటినీ ఆయన ప్రశ్నించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలా రెడ్డిలు మాట్లాడుతూ జగనన్నపై ఉన్న అభిమానంతో సోషల్ మీడియా ప్రతినిధులు జగనన్న మిషన్ లోగో ఆవిష్కరణ చేపట్టడం హర్షనీయం అన్నారు. గతంలో 60 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకమైన గ్యాస్ సబ్సిడీ కూడ రాలేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడ ఆచూకి కనపడలేదని విమర్శించారు. కూటమి పాలనలో జగన్ రెడ్డిని విమర్శించడం తప్పా చంద్రబాబుకు ఎలాంటి పని లేదని చెప్పారు. కమిషన్ల కోసం పనులు చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు రాష్ట్ర ద్రోహి అన్నారు. మోసపూరిత మాటలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రెడ్ బుక్ రాజ్యాంగ వేత్తను భవిష్యత్తుకు విడిచి పెట్టే పసక్తి లేదు అన్నారు. నయవంచక పాలనలో కొత్త కొత్త ఆలోచనలు చంద్రబాబుకు వస్తున్నట్లు చెప్పారు. పి-4, 6 శాసనాలు అంటూ అవినీతి, అక్రమాల వసూలు, బ్రహ్మాండంగా సాగిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలు నమ్మి 4 సార్లు చంద్రబాబును సిఎం చేస్తే దౌర్భాగ్యం పరిస్థితిలో రాష్ట్రాన్ని నెట్టివేయడం జరిగిందని చెప్పారు. పవన్ అనే వ్యక్తి ప్రశ్నించి, ప్రశ్నించి అలిసిపోయి చంద్రబాబు పంచన చేరడం జరిగిందని తెలిపారు. 2027 లో సిఎంగా జగన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి వైసీపీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. చంద్రబాబునాయుడు చేసే విధ్వంసానికి ప్రజలకు తెలియ జేసేందుకు జగనన్న మిషన్ సోషల్ మీడియా చురకుగా ఉండాలని కోరారు. అనంతరం జగనన్న మిషన్ లోగోను అవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మునీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరి, కొ- ఆప్షన్ మెంబర్ పత్తి రాజేశ్వరి, ఆలూరు మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ శశికళ, జగనన్న మిషన్ ఫౌండర్ చిన్న సైదులు, జగనన్న మిషన్ డైరెక్టర్ రాఘవ రెడ్డి, విష్ణు, ఆదిత్య, మాజీ జడ్పీటీసీ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎల్.ఎన్.క్రిష్ణ రెడ్డి, వైసీపీ మహిళా అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, ఈశ్వరరెడ్డి, తుషార్ నాగిరెడ్డి, రోహన్ నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి లతో పాటు పలువురు వైసీపీ నేతలు, జగనన్న సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఆర్ సి ఎం చర్చి క్యాంపస్ నందు మే 5వ తేదీ నుండి 31 వ తేదీ వరకు ఏర్పాటు చేసిన వేసవికాల శిక్షణ శిబిరంలో ఉన్న సుమారు వంద మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి నీ ఉప్పులూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు పాలకొలను రాజేశ్వర్ రెడ్డి మరియు రామసుబ్బమ్మల కుమారుడైన రజనీకాంత్ రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు అందజేశారు. అలాగే శాంతి ప్రేమ సేవా సమాజం తరఫున వందమంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను మరియు వివేకానంద పుస్తకాలను సెయింట్ ఆంటోనీ పాఠశాల కరస్పాండెంట్ చిత్త, రాజశేఖర్ రెడ్డి తరపున విచారణ గురువులు ఫాదర్ మనోహర్ విద్యార్థులకు అందజేశారు. శనివారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినటువంటి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీసీ వీరయ్య మరియు మరియమ్మ కుటుంబ సభ్యులు, మరియు కర్ణాటక నుండి, సిస్టర్ జోష్ఫిన్ వారి తల్లిదండ్రులు ఆత్మీయ విందు అందజేశారు. వీరికి మరి య మాత ఆశీర్వాదాలు నిండుగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో నాగలకుంట్ల ఉపాధ్యాయుడు కారు చిన్ను, మరి పిపిసి మెంబర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతి యువకులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం చైర్మన్ వరప్రసాద్‌ను కడప రిమ్స్ తరలించిన జైలు అధికారులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కు ఛాతి నొప్పి రావడంతో జైలు అధికారులు కడప రిమ్స్ కు తరలించినట్లు సమాచారం. టిడిపి తోరణాలు జెండాలు తొలగింపు తొలగించిన కేసులో చైర్మన్ వరప్రసాద్ తో పాటు మరో 15 మంది పై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరచగా కోర్టు 14 రోజులు పాటు రిమాండ్ విధించిన విషయం విధితమే. అయితే శనివారం వరప్ర సాద్‌కు ఉన్నట్లుండి చాతి నొప్పి రావడంతో ఊపిరి పీల్చుకోలే క ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన జైలు అధికారులు వరప్రసాదను చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వరప్రసాద్ ను పరీక్షించిన వైద్యులు కడప రిమ్స్కు రెఫర్ చేయడంతో రిమ్స్‌లో ఐసిఐలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

కలసపాడు, మేజర్‌న్యూస్ : మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది. శనివారం కలసపాడు మండలంలోని చింతల పల్లె గ్రామానికి చెందినక గాలి రాములుకు 50250 , ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ చాంద్ భాషా కు 40787 , శంఖవరం బలిజ పల్లెకు చెందిన అనుమసాని తిరుమలమ్మ కి 23400 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని అర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కలసపాడు మండలం తెలుగుదేశం నాయకులు సాధనకారి రంతు, భూపాల్ రెడ్డి, పట్టాభి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోపా) మరియు మహిళా విభాగ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేసినారు. శనివారం వేంపల్లి పట్టణానికి చెందిన శ్రీ మారుతి ఏజెన్సీ యజమాని పోలేపల్లి రామాంజనేయులు సౌజన్యంతో ఈ బహుమతులును ప్రధానం చేసినట్లు ఆవోప అధ్యక్షులు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్ తెలిపారు. మొదటి ప్రోత్సాహక మొదటి బహుమతి 594 మార్కులు సాధించిన సగల .వినయ్ కుమార్, రెండవ బహుమతి రాయవరం వెంకట సాయి మణికంఠ, మూడవ బహుమతి పోలేపల్లి అనూష్ వర్ధన్ లకు బహుమతులను అందజేశారు. అలాగే బి జి ఎస్ ఎలక్ట్రానిక్స్ యజమాని బైరిశెట్టి బాలగంగాధర్ మిగిలిన కొంతమందికి ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదివినప్పుడే దేనినైనా సాధించవచ్చునని అన్నారు. కావున కష్టపడి చదివి దేశ భవిష్యత్తుకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షులు రాయవరం సుబ్బారావు, నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు పచ్చిపులుసు మురళీ కిషోర్, ఆవోప మహిళా విభాగ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, పవిత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి రేషన్ డీలర్ల షాపులో మార్పులు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ డీలర్ల సాగు వద్దకు వెళ్లి లింగాల తాసిల్దార్ ఈశ్వరయ్య విజిట్ చేయడం జరిగిందన్నారు. తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మందు ఎం డి యు వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేసేవారు. ఇప్పుడు ఆ వాహనాలు రద్దు చేశారని అన్నారు. నేటి నుండి రేషన్ డీలర్ల వద్ద ప్రభుత్వ రేషన్ దుకాణాలలో జూన్ 1వ తేదీ నుండి రేషన్ పంపిణీ లో మార్పులు జరిగాయని అన్నారు. అలాగే నిత్యవసర సరుకులు, రేషన్, పేదలకు కచ్చితంగా అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమ్ములు చేస్తుందని ఆయన అన్నారు. అలాగే ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు సాయంత్రం 4:00గంటల నుండి 8:00 గంటల వరకు రేషన్ ఇస్తారని అన్నారు. అలాగే 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, మరియు వికలాంగులకు, వారికి రేషన్ డీలర్లు రేషన్ డోర్ డెలివరీ చేస్తారని అన్నారు. అలాగే జూన్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ ఉంటుందని ఆయన అన్నారు. లింగాల మండలం వ్యాప్తంగా 18 రేషన్ డీలర్ షాపులు ఉన్నాయని వాటిలో యస్ యస్ గ్రూపులు 11 మంది సెలెక్ట్ అయ్యారని అన్నారు. 7 రేషన్ షాపులు రెగ్యులర్ వారు ఉన్నారు. వీటిలో మురారింతుల పంచాయతీ ఒకటి వీఆర్వో ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

## నేడు వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో "ఫ్యామిలీ యోగా"

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: కడప లోని వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం మైదానంలో ఆదివారం నిర్వహించే "ఫ్యామిలీ యోగా" కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వారు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. "యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో భాగంగా.. ప్రత్యేకించి ఈ ఆదివారం (జూన్ 1వ తేదీ) ఉదయం 6 గం?? నుండి 8 గం??ల వరకు ఫ్యామిలీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, అవ్వతాతలు మొదలైన మూడు కేటగిరీలకు చెందిన కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జరిగే ఈ యోగా కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ యోగా ఆవశ్యకతను తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు.

## ప్రజలకు సేవ చేయడంలోనే గుర్తింపు

### సన్మాన సభలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



రాజుపాళెం, మేజర్‌న్యూస్: అధికారులు ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య అన్నారు శనివారం మండల వెలుగు కార్యాలయంలో రాజుపాళెం ఎంపీడీవో ఏవి రమణారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో ప్రజలకు మంచి సేవలు అందించారని ఆయనను ఆదర్శంగా తీసుకొని మిగతా అధికారులు కూడా బాగా పనిచేయాలని సూచించారు ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడు పదవి విరమణ చేసిన తర్వాత కూడా ఆ అధికారులను గుర్తుంచుకుంటారన్నారు చిన్న స్థాయి ఉద్యోగం నుండి పదోన్నతి పై ఎంపీడీవో గా మిగతా మండలాల్లో కూడా రమణారెడ్డి పనితీరు బాగుందన్నారు అనంతరం పదవి విరమణ చేసిన ఎంపీడీవోను మండల పరిషత్ సిబ్బంది గ్రామపంచాయతి కార్యదర్శులు ఉపాధి హామీ పథకం రెవెన్యూ తదితర సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లుమల్లికార్జునరెడ్డి వెంకట శివ కడపడిప్యూటీ సిఇ ఓ మైథిలి అనంతపురం జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి తాహశీల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీపీ సావిత్రిసలోమి ఉప ఎంపీపీ ఎస్ఏ నారాయణరెడ్డి ఏవో శివరామకృష్ణారెడ్డి మిగతా మండలాల ఎంపీడీవోలు శివప్రసాద్ వర్మ రాఘవేంద్ర కిరణ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు భాస్కర్ కొట్టాల జగన్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన



కడప క్రైమ్ - మేజర్ న్యూస్

రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత పై కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచనలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

### మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని తల్లి దండ్రులకు కౌన్సిలింగ్..

వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చున్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నా రు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసర మన్నారు. ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.

## కార్యకర్త కిరణ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవి



కడప రూరల్, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై, గాయాలపాలై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్త కిరణ్ కుమార్ ను శనివారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పరామర్శించి, సీఎం చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఆయన తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఖర్చుల నిమిత్తం రూ, 40,000 ఆర్థిక సాయం అందజేశారు. వైద్యానికి కావాల్సిన పూర్తి ఖర్చులు తామే భరిస్తామని హామీ ఇచ్చారు. మామూలు మనిషి లా అవ్వడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని, కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

## ఎస్ వెంకటాపురం కాలనీ ప్రజలకు అండగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి

### పెండ్లి కుమార్తెకు పసుపు, కుంకుమ, చీర, నగదు ఆర్థిక సాయం అందజేత



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం రంగంపల్లి కాలనీకి చెందిన ముద్ద నరసింహులు, జయమ్మ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా శనివారం అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి దంపతులు పెండ్లి కుమార్తెకు పసుపు కుంకుమ, చీర, 5000 రూపాయల నగదును పెండ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా కుమార్తె వివాహం సందర్భంగా సమాచారం తెలుసుకుని ఇంటికి విచ్చేసి ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు రాజశేఖర్ రెడ్డి దంపతుల ఇరువురికి వారు ధన్యవాదాలు తెలిపారు రాజశేఖర్ రెడ్డి ఇప్పటికే కుంభగిరి గ్రామపంచాయతీలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పెళ్లిళ్లకు మంగళసూత్రాలు, పసుపు, కుంకుమ, చీరలను, నగదును కూడా అందిస్తూ ఎన్నో కుటుంబాలకు అండగా ఉంటూ ఆసరాగా నిలుస్తున్నారు కుంభగిరి గ్రామపంచాయతీలో ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల ఎదుర్కొనే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటుండడంతో గ్రామ ప్రజలు రాజశేఖర్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మహానాడు దిగ్విజయం చేసిన తెదేపా సభ్యులకు ధన్యవాదాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో మొట్టమొదటిసారి నిర్వహించిన తెలుగుదేశం పార్టీ అతిపెద్ద పండుగ మహానాడు కార్యక్రమాన్ని మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెదేపా మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి సభకు విచ్చేసి దిగ్విజయం చేసిన బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మండల స్థాయి నాయకులకు కార్యకర్తలకు బూత్ కమిటీ సభ్యులకు తెలుగుతమ్ములకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగిన మహానాడు సభను ఇంత పెద్ద విజయాన్ని చేకూర్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని మీ సేవలు మరువలేనివని వారు తెలిపారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు ప్రారంభిస్తూ విద్యార్థుల మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ను మోసం చేసే విధంగా వేల మరియు లక్షల రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. విద్యార్థులకి పాఠశాలల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా మా దగ్గర అన్ని సదుపాయాలు ఉన్నాయని చెప్పి తల్లిదండ్రులను బురిడీ మాటలతో చదువు పేరుతో దోపిడికి గురవుతున్నటువంటి విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అలాంటి విద్యా సంస్థలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం కేవలం ప్రైవేట్ మరియు కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తుందన్నారు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో ఈ యొక్క ప్రైవేట్ మరియు కార్పొరేట్లు విద్యాసంస్థలు దోపిడికి గురై దోచుకుంటున్నారు ఇప్పటికైనా విద్యారంగాన్ని అభివృద్ధి చేసే రకంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా అనుమతులేని విద్యాసంస్థలను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్, నగర నాయకులు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4న వెన్నుపోటు దినం విజయవంతం చేయండి

### మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష, కడప నగర మేయర్ కే.సురేష్ బాబు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జూన్ 4న వెన్నుపోటు దినం విజయవంతం చేయాలని కోరిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష మరియు కడప నగర మేయర్ కే.సురేష్ బాబు కోరారు. శనివారం మాజీ రాష్ట్ర డిప్యూటీ సీఎం నివాస కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఎస్.బి.అంజాద్ భాష మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని ఆయన మండిపడ్డారు. మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్ళు తెరిపిస్తామని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోంది. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదు. దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు. అధికారంలో వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే తొంబై తొమ్మిదిశాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌ది. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైయస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన



హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు పీ-4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారు. పేదరికంను నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి మోసం బహుశా ఎక్కడా మనకు కనిపించదు. చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ వెన్నుపోటుదినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మీ సేవలు చిరస్మరణీయం అభినందనీయం

### పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని సన్మానించిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో మే నెలాఖరున పదవీ విరమణ పొందిన వి.మోహన్ రావు ఏ.ఎస్.ఐ (ఒంటిమిట్ట పి.ఎస్), పి.భాస్కర్ ఏ.ఎస్.ఐ (జమ్మలమడుగు పి.ఎస్), ఈ.రామన్న ఏ.ఆర్.హెచ్.సి 484, (డి.ఏ.ఆర్, కడప), బి.నారాయణ హెచ్.సి 1956 (కడప టూ టౌన్ పి.ఎస్) లను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో అప్పటి కఠిన పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం సాధారణ విషయం కాదని, నిబద్దత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు



తీసుకుంటామన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఎ.ఆర్ డి.ఎస్పీ కె. శ్రీనివాసరావు, ఆర్.ఐ ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, టైటస్, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులు వాయిదా వేయాలి - యుటిఎఫ్

**కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన ఉపాధ్యాయ శిక్షణా తరగతులను వాయిదా వేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.శనివారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ అందం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్నందున సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జరుప తలపెట్టిన శిక్షణా తరగతులను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. రోజుకొక రూపంలో ఉపాధ్యాయ బదిలీలు గందరగోళ పరిస్థితుల మధ్య ఉపాధ్యాయులను అయోమయానికి గురి చేస్తూ ఆందోళన కలిగిస్తున్నాయని ఇలాంటి పరిస్థితులలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శిక్షణా తరగతుల కొరకు ఉపాధ్యాయులను హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేయడం సబబు కాదని తెలిపారు. ఇది పూర్తిగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉందని ప్రభుత్వం వెంటనే బదిలీలు ముగిసేంతవరకు శిక్షణా తరగతులు మరియు ఆడిట్ నిర్వహణ వాయిదా వేయాలని లేని పక్షంలో వాటిని బహిష్కరిస్తామని తెలిపారు.

